తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
11 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యని గెలిపించండి

- **రఘునాథ్ పల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం**

జనగామ బ్యూరో, ఏప్రిల్ 10(జనంసాక్షి): సత్యసాయి కన్వెన్షన్ హాల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మరియు స్టేషన్ ఘన్పూర్ ఇంచార్జ్ సింగపురం ఇందిర అధ్యక్షతన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని రఘునాథ్ పల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య హాజరయ్యారు. అనంతరం సభను ఉద్దేశించి సింగపురం ఇందిర మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికలలో జెండా ఎగరవేయడం ముఖ్యం కావున ఆనాడు స్థానిక ఎమ్మెల్యే ఎన్నికలలో ఏ విధంగా అయితే కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారో ఈనాడు ఎంపీ ఎలక్షన్లు కూడా అదే విధంగా ముందుండి మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించాల్సిన బాధ్యత మన మీద ఉంది కావున నాయకులందరూ కలిసి పని చేయాలని అన్నారు. కొంచెం కార్యకర్తలు బాధగా ఉండొచ్చు, 10 సంవత్సర పార్టీలో



చేరడం ద్వారా వారి కార్యకర్తలు ఏమైనా ఇబ్బందుల గురిచేస్తారని అభద్రత భావించకండి కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగు విలువ ఇస్తూ రానున్న రోజులలో పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. నాకు 2023 ఎన్నికలలో 95 వేల ఓట్లు వచ్చిందుకు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకు నా ధన్యవాదాలు మరియు మీకు రానున్న రోజులో తగిన గుర్తింపు వచ్చేలా కృషి చేస్తానన్నారు.రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యని భారీ మెజారిటీతో గెలిపియాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కోరారు.



## భద్రకాళి అమ్మవారికి
# లక్ష మల్లెల పుష్పార్చన

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** వరంగల్ మహానగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవాలయంలో జరుగుతున్న వసంతోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శ్రీ భద్రకాళి అమ్మవారిని లక్ష మల్లెలతో పుష్పార్చన నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి విశేష పూజలు జరిపారు. భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకోవడానికి జిల్లా నలుమూల ల నుండి వచ్చారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కలిగించారు. భద్రకాళి శరణం మమ అంటూ భక్తులు నామస్మరణ చేసుకున్నారు.



# నీళ్లకోసం రోడ్డెక్కిన మహిళలు

- **నల్లాలు రాక భగీరథ నీరులేక నెహ్రూనగర్‌లో నీటి గోస**
- **వేలల్లో ఇంటి పన్నులు కడుతున్న కనీసం తాగునీరు అందించలేని మున్సిపాలిటీ**

**నర్సంపేట, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** నర్సంపేట పట్టణంలోని కాకతీయ కాలేజ్, వార్డ్ నెంబర్ 8 లోని పట్టణ ప్రకృతి మనం ఎదురుగా ఉన్న నెహ్రూ నగర్ లో నీటి ఘోస కాలనీ వాసులను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. లక్షలు వెచ్చించి నూతన భవనాలు నిర్మించుకుని వాటికి అనుమతులు తీసుకున్నప్పటికీ మునిసిపాలిటీ అధికారులు కనీసం తాగునీరు అందించడంలో విఫలమయ్యారు. మిషన్ భగీరథ పైపులు చాపి నిర్లక్ష్యంగా వదిలేశారు. మూడేళ్లు గడుస్తున్నా తాగునీరు రాక గోస పడుతున్నారు. మున్సిపాలిటీ పైపులేని వేసి తాగునీరు అందించాలని, మిషన్ భగీరథ పైపులకు కనెక్షన్లు ఇచ్చి నీటి గోస తీర్చాలని కోరుతూ నెహ్రు నగర్ చెందిన పలువురు మహిళలు బుధవారం రోడ్డెక్కారు. బిందెలు బకెట్లతో రోడ్ పై బైఠాయించి నిరసన తెలిపారు. వేసవికాలం నీరు లేక ఇబ్బంది పడుతున్నామని, అధికారులు స్పందించి తాగునీటి కొరత తీర్చాలని కోరారు. నల్ల కలెక్షన్లు ఇవ్వాలని, కులాయి నీరు రావాలని నినాదాలు చేశారు. అధికారులు స్పందించిన పక్షంలో ఆందోళన మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కాలనీ వాసులు శ్రీదేవి, సునీత, పద్మ, రమ్య, అన్నపూర్ణ, రమ, మౌనిక, లలిత, వెంకటమ్మ, సక్కుబాయ్, రాధ పాల్గొన్నారు.

## అడెల్లి చెరువులో
# మొరం తవ్వకాలు జోరు

- **ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు**
- **మొరం తవ్విన జేసిబి ఎక్కడా?**

నిర్మల్ బ్యూరో, ఏప్రిల్ **10** (జనంసాక్షి) : సారంగపూర్ మండలం అడెల్లి గ్రామములో జలగల కుంటా చెరువు లో నుండి మొరం జేసిబి తో తవ్వి అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను శనివారం అర్ధరాత్రి పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. మొరం తవ్వినా జెసిబి ని వదిలి..కేవలం ట్రాక్టర్లు పట్టుకున్నారని మండలంలో చర్చ జోరుగా సాగుతుంది.జేసిబీ ని ఎందుకు వదిలేసారు అన్నదే ప్రశ్నార్థకం..? అధికారులు పట్టుకుని, ఆ తరువాత కాసేపటికి వదిలేసినట్లు జోరుగా చర్చసాగుతోంది. అందుకు ప్రజా ప్రతినిధుల అండా లేక ఆర్థిక లావాదేవీలు కారణమా అనే అంశంపై చర్చించుకుంటున్నారు.



మొరం దందా చేస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నేతల పిర్యాదు చేశారు. వారం రోజులుగా రాత్రి చెరువులో నుండి మొరం తరలిస్తున్న రాని ఉన్నత అధికారులకు పిర్యాదు చేశారు. శనివారం అర్థ రాత్రి పోలీసులు దాడి నాలుగు ట్రాక్టర్లు పట్టుకున్నారు. మరో రెండు ట్రాక్టర్ లు పారిపోగా.. జేసిబి అక్కడే ఉంది ..దానిని పట్టుకోని పూర్తి స్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని మండల అధికారులకు,పోలీసులకు చేప్పడం జరిగిందని వెల్లడించారు.

# అమ్మ ఒడి ఎన్జీవో నాలుగో వార్షికోత్సవ వేడుకలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి కళాభవన్ లో బుధవారం అమ్మఒడి ఎన్జీవో అన్నదాత ప్రాజెక్ట్ నాలుగవ వార్షికోత్సవం వేడుకలు బెల్లంపల్లి బ్రాంచ్ మేనేజర్ హనుమాన్ల మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఏసీపి రవికుమార్, అమ్మఒడి ఎన్జీవో వ్యవస్థాపకుడు అజ్మీర మోహన్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ముక్క రమేష్ హాజరయ్యారు. అమ్మఒడి నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా అమ్మఒడి సహాయకులను, సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా రాంజీ గౌడ్ విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్



మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టు నిరంతరాయంగా కొనసాగుతూ ఇప్పటికీ 246 వారాలు పూర్తి చేసుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం గొప్ప మానవతా స్ఫూర్తి అని కొనియాడారు. ఏదైనా అవసరమైనప్పుడు తన వంతు సహాయంగా అమ్మ ఒడికి సహాయం అందిస్తానని రవికుమార్ తెలిపారు. అమ్మఒడి ఎన్జీవో వ్యవస్థాపకుడు అజ్మీర మోహన్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో లాక్ డౌన్ సమయంలో ఏర్పాటు చేసినటువంటి ఈ యొక్క కార్యక్రమం నిర్విరామంగా ఇన్ని వారాలు పూర్తి చేసుకున్నదంటే హనుమండ్ల మధు తపన, సభ్యుల సహకారం దాతల సహకారంతోనే సాధ్యమైందని అన్నారు. ఇంకా ముందుకు కొనసాగుతుందని వివరించారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ముక్క రమేష్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్న సూక్తితో అమ్మఒడి ఎన్జీవో అన్నదాత ప్రాజెక్టు అర్థవంతం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మఒడి సభ్యుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కార్తిక్



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్10 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ బిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఆకుల కార్తీక్ ని నియమించినట్టు జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి తెలియజేశారు. సీనియర్ కార్యకర్తగా గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీలో వివిధ పదవులు చేపట్టి పార్టీ పిలుపుమేరకు కార్యక్రమాలు చేపట్టారని ఆయన పార్టీ కి చేసిన సేవలను గుర్తించి పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నియమించిదని ఆయన తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, అసెంబ్లీ కన్వీనర్ గాదె విలాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఒడిశాల అర్జున్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొండాజి శ్రవణ్. నాయకులు సుంకరి సాయి, వివిధ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## చెత్త, పురుగులతో నిండిపోయిన తాగునీటి ఫ్రిడ్జ్




**చెన్నూర్, ఏప్రిల్, 10 (జనం సాక్షి) :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన త్రాగునీటి ఫ్రిడ్జ్ ఆ పరిశుభ్రంగా చెత్తాచెదారంతో లోపల నీరు త్రాగడానికి వీలు లేకుండా మారిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవికాలం నీరు దొరకక ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటే బస్టాండ్ లో పైకి చూడడానికి శుభ్రంగా కనిపిస్తున్న త్రాగునీటి ఫ్రిడ్జ్ శుభ్రం చేయక ఎన్ని రోజులు అవుతుందో తెలియని పరిస్థితి ఒకవేళ ఈ నీటిని ఎవరైనా తాగితే రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నందున ఆర్టీసీ యజమాన్యం మరియు సంబంధిత సిబ్బంది చరమ చూపి ప్రయాణికులు త్రాగేందుకు వీలుగా శుభ్రం చేసి నీరు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



- **బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10, (జనంసాక్షి) :** నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గొల్లపల్లి, మైలారం గ్రామాలను సీఆర్పిఎఫ్ బలగాలతో సందర్శించారు. ప్రధాన కూడళ్లో ఉన్న కల్వర్టులను తనిఖీ చేశారు. పోలింగ్ బూతులను పరిశీలించి గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ అఫ్జలుద్దీన్ మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును 100 శాతం వినియోగించుకోవాలన్నారు. గంజాయి, నాటుసారా, ప్రభుత్వం నిషేధిత ఉత్పత్తులు విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. మంచి మార్గంలో యువత ప్రయోజకులు కావాలన్నారు. చట్టవ్యతిరేకమైన పనులు చేసే వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.వాహనదారులు సరైన పత్రలను కలిగి ఉండాలన్నారు. గ్రామాల ప్రజలు ఐక్యత భావంతో కలిసి ఉండాలని, ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ విజయ్, కానిస్టేబుళ్లు చిలుక క్రిష్ణ, అనంత్, సంతోష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రకాష్, ప్రజలు పాల్గొన్నారు.

## ఈద్గా ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్10 (జనంసాక్షి) :**పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఈదిగాం లో ఉన్న ఈద్గా మైదానం( ప్రార్థన మందిరం)ను మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, డీఎస్పీ గంగారెడ్డి లు, సందర్శించి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా నిర్మల్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుండి ఈదిగాంలోని ఈద్గా మందిరం కు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పురపాలక సంఘం ఆధ్వర్యంలో విద్యుత్, శానిటేషన్, మంచినీరు,టెంట్స్, ట్రాఫీక్, అన్ని రకాలుగా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నాం అన్నారు. కౌన్సిలర్లు-విప్ వేణు,తారక వాణి రఘువీర్,అబ్దుల్ మతిన్, అన్వర్ పాషా, రాజు,శివ,పలువురుసంబంధిత ,అధికారులు, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ సెంటర్ లో హెల్దీ చైల్డ్ ఎడ్యుకేషన్ డే



**ఖానాపూర్ రూరల్ 10 ఏప్రిల్ (జనం సాక్షి):** ఖానాపూర్ మండలం లోని పాత ఎల్లపూర్ అంగన్వాడీ సెంటర్ లో బుధవారం హెల్దీ చైల్డ్ ఎడ్యుకేషన్ డే ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ స్రి శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ శ్రీలత అంగన్వాడీ సెంటర్ లో చదువుకున్న ఐదు సంవత్సరాల పై బడిన విద్యార్థులకు ఎడ్యుకేషన్ సెర్టిఫికెట్ ఇచ్చి అభినందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుమలత,మంగ,సతెమ్మ,నర్మద ఉన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బసనబోయిన రాజేష్ యాదవ్



**తొర్రూరు టౌన్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణవాసి బసన బోయిన రాజేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. రాజేష్ యాదవ్ గత కొంతకాలంగా కాంగ్రెస్ యువజన విభాగం మండల నాయకునిగా పార్టీ పటిష్టతకు కృషి చేశారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కి మద్దతుగా యువతను కూడగట్టడంలో రాజేష్ పాత్ర కీలకమైంది. యూత్ ను కాంగ్రెస్ వైపు ఆకర్షించడంలో సఫలీకృతుడయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ యాదవ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా నియమించడం తన బాధ్యతను పెంచిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని, యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం లో యువజన కాంగ్రెస్ బలోపేతానికి పాటు పడతానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝూన్సీ రెడ్డి, కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి,మాజీ టీపీసీసీ సభ్యుడు కె.నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

- **మందమర్రి జిఎంమనోహర్**



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 10, (జనంసాక్షి) :** మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సిహెచ్ పి నీ మందమర్రి జిఎం మనోహర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే ఎండకు పనిచేసే కార్మికులకు ఎండనుంచి ఉపశమనం కోసం చలవ పందిళ్ళు వేసుకోవాలని కోరారు. కార్మికులందరూ రక్షణతో కూడిన పని చేయాలని రక్షణ సూత్రాలని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వేసవికాలంలో వేసవి జాగ్రత్తలు తీసుకొని పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ కె పి సి హెచ్ పి డిజిఎం బాలాజీ భగవతి ఝ, ఎస్ ఈ చంద్రమౌళి, పిట్ సెక్రటరీ హరి రామకృష్ణ, సూపర్వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మహిళల భద్రతే పోలీసుల కర్తవ్యం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 10, (జనంసాక్షి) :** మహిళల భద్రతే పోలీసుల కర్తవ్యం అని షీ టీం హైమ అన్నారు. బుధవారం బెల్లంపల్లి పట్టణం తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజీలో విద్యార్థులకు షీ టీంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై హైమ మాట్లాడుతూ ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అన్నారు. మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులకు మహిళా చట్టాలు, అమ్మాయిల పై ఆకతాయి అబ్బాయిల ఆన్లైన్ వేదింపుల గురించి రక్షణ చట్టాలను వివరించారు. అనంతరం ఏఎస్సై రాజన్న మాట్లాడుతూ మహిళల నుంచి వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి షీ టీంకు తెలియజేస్తామని అన్నారు. పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు. అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఐ శ్రీనివాస్, కానిస్టేబుల్ అరుణ్ కుమార్, హోంగార్డ్ అబ్దుల్, షీ టీమ్ సభ్యులు కానిస్టేబుల్స్ జి సతీష్, ఐ శ్రావన్ కుమార్, మహిళ కానిస్టేబుల్ జ్యోతి పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి అన్నదానం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 10, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 238 వసారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని తెలిపారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈరోజు 238 వసారి దాత పెరకపల్లి గ్రామ వాస్తవ్యులు బాకం మల్లీశ్వరి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దాత బాకం కొమురయ్య, బాకం అంజయ్య మరియు కుటుంబ సభ్యులు జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు పనాస వెంకటేష్, గోపే స్వామి, సింగతి తిరుమల్, నిచ్చకొల గురుస్వామి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి చేయూత



**బెల్లంపల్లి, ఏప్రిల్ 10, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఏరియాకు చెందిన భగవాన్ సింగ్ ఇటీవల గుండె పోటుతో మరణించడంతో బుధవారం బెల్లంపల్లి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ భగవాన్ సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. భగవాన్ బెల్లంపల్లి ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ముబీన్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్ ఆదేశాల మేరకు భగవాన్ సింగ్ దశదిన కర్మ కార్యక్రమానికి ఆటో యూనియన్ ద్వారా 5000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించారు. బెల్లంపల్లి ఆటో యూనియన్ లో ఎవరికీ ఏ ఆపద వచ్చినా యూనియన్ అండగా ఉంటుందని వారు అన్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ముబీన్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ రేగుల అనిల్ కుమార్ సహకారంతో రంజాన్ కిట్ల పంపిణీ



**బెల్లంపల్లి, ఏప్రిల్ 10, (జనంసాక్షి) :** స్వీడన్ లో స్థిరపడ్డ బెల్లంపల్లి వాణికేతన్ పూర్వ విద్యార్థి రేగుల అనిల్ కుమార్ ఆర్థిక సహకారంతో లక్ష్మీపూర్, బజార్ ఏరియా, కాంట్రాక్టర్ బస్తి, రాంనగర్, సుభాష్ నగర్ ప్రాంతాలలో పేదరికంలో జీవనం గడుపుతున్న 30 ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ మహమ్మద్ చేతుల మీదుగా అందజేశారు. ముస్లింల పవిత్ర మాసం రంజాన్ పండగను పేదలు కూడా ఆనందోత్సాహలతో జరుపుకోవాలని, కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు ఐక్యంగా ఉండాలని ప్రవాస భారతీయుడు రేగుల అనిల్ కుమార్ అందజేసిన రంజాన్ కిట్ల పంపిణీ అభినందనీయమని అన్నారు. రంజాన్ కిట్లు స్వీకరించిన నిరుపేద 30 ముస్లిం కుటుంబాలు స్వీడన్ లో ఉన్న రేగుల అనిల్ కుమార్ కుటుంబానికి కృతజ్ఞతలు, దీవెనలు తెలుపుతూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆ అల్లాని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఏఎస్సై తిరుపతి, ఉపాధ్యాయులు గుండారాపు చక్రపాణి, సింగారపు రమేష్, జిల్లేపల్లి వెంకటస్వామీ, తాజ్ బాబా సేవా సమితి అధ్యక్షులు ఉస్మాన్, పాల్గొన్నారు.

## శభాష్ హెడ్ కానిస్టేబుల్ జయరాజు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న జయరాజు రంజాన్ పండుగ సందర్భంగా ఒక బీద ముస్లిం కుటుంబానికి నెలకు సరిపడా బియ్యము కిరాణం సామాను అందించడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ప్రతి నెల ప్రతి ఎవరి పండుగ వచ్చిన ఇలాగే ఇస్తూ ఉంటాను అన్నారు. అంతేకాకుండా ప్రతినెల ఒక పేద కుటుంబానికి తాను ఇదేవిధంగా ఇస్తూ తనకు తోచిన సహాయాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. సమాజంలో ఇదేవిధంగా ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటే కొంతవరకైనా బీదరికం తగ్గుతుందని తన యొక్క అభిప్రాయం వెల్లడించాడు. తన వంతు సాయంగా హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ సేవ చేస్తుండడాన్ని పలువురు అభినందిస్తున్నారు అందుకే శభాష్ హెడ్ కానిస్టేబుల్ జయరాజు అని అనక తప్పదు.

## ప్రభుత్వం నేరుగా గ్రామాలలోనే పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



నెక్కొండ ,ఏప్రిల్ 10 (జనం సాక్షి ): ప్రజల శ్రేయస్సు కోసం వారు పండించిన పంటలు ప్రభుత్వం నేరుగా గ్రామాల్లోనే కొనుగోలు చేలనే ఉద్దేశంతో వరంగల్ జిల్లా నెక్కొండ మండల పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి, కృష్ణ మీనన్, నెక్కొండ పిఎసిఎస్ సీఈవో మోడెం సురేష్ ఏ ఈ ఓ వసంత,లు మాట్లాడుచు రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి శ్రమను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పిఎసిఎస్ నెక్కొండ యాజమాన్యం నేరుగా గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని రైతన్నలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఖర్చును, శ్రమను తగ్గించుకోవాలని వారన్నారు. రైతన్నలు ముందుచూపుగా వారు పండించిన పంటను తాలు మట్టి లేకుండా చూసుకోవాలని లేనియెడల మిల్లర్లు కటింగ్ చేస్తారని దీనివల్ల రైతు నష్టపోయే ప్రమాదం పొంచి ఉందని అందుకోసమే రైతులకు ఒకరోజు అవగాహన జిల్లా స్థాయి అధికారులు మార్కెట్ యార్డులో కల్పించారని వారు గుర్తు చేశారు. నేడు మండలంలోని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ యార్డు తో పాటు పెద్ద కోరుపోలు, చిన్న కొరుపోలు, నాగారం, దీక్షకుంట, గ్రామాలలో నెక్కొండ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించమని వారు అన్నారు. కార్యక్రమంలో రైతులు ఆయా గ్రామాల ఏఈవోలు తదితరులు పాల్గొన్నారులు పాల్గొన్నారు.

## కోడిని మింగిన కొండ చిలువ

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో బుధవారం కొండ చిలువ కోడిని చంపి మిగడానికి ప్రయత్నించింది. నెన్నెల మండల కేంద్రంలోని చర్చి సమీపంలో గల దుర్గం మల్లేష్ ఇంటి వసారలో బుధవారం మధ్యాహ్నం కొండ చిలువ కోడిని చంపి మింగడానికి ప్రయత్నించింది. గమనించిన స్థానికులు కొండ చిలువ నుంచి కోడిని వేరు చేయడానికి ప్రయత్నించగా కొండ చిలువ ఎంతకు కోడిని వదలక పోవడంతో వారు కొండ చిలువ చంపి కోడిని వేరు చేశారు. అయిన అప్పటికే కోడి మృతి చెందింది. జనావాసాల్లో కొండ చిలువ సంచరిస్తుం డటంతో ప్రజలు భయందోళనకు గురయ్యారు.

## ఆర్ట్స్ కళాశాలలో బుద్ధ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని సెంట్రల్ లైబ్రరీ ముందు బుద్ధ విగ్ర ఏర్పాటుకు బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ .తాటికొండ రమేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటు వారి యొక్క ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా ఉంటుందని అన్నారు. చరిత్రలో నిలిచిపోయిన మహా వ్యక్తుల ఆదర్శాలను నేటి యువతరానికి తెలియజేయడానికి విగ్రహాల ఏర్పాటు ఎంతగానో ఉపయోగపడుతుందని, విగ్రహాన్ని చూడగానే వ్యక్తిలో ఔన్నత్యం మార్పు చోటు చేసుకునే విధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రర్ ప్రొఫెసర్ పి మల్లారెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ఈ విగ్రహ దాత ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలుగు విభాగంలో పార్ట్ టైం అధ్యాపకుడిగా పని చేస్తున్నారని, బుద్ధ విగ్రహ ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయానికి ప్రతి ఒక్కరు అభినందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్ల రమేష్, కేయూ అభివృద్ధి అధికారి ప్రొఫెసర్ వాసుదేవ రెడ్డి, బుద్ధ విగ్రహ దాత డాక్టర్ ప్రవీణ్ ,కళాశాల అధ్యాపకులు, బోధ నేతల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకతకు ప్రేరణ పోటీలు

● జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవం

**వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** వరంగల్, జనగాం జిల్లాల స్థాయి ప్రేరణ ఉత్సవ్ పోటీలు జవహర్ నవోదయ విద్యాలయం వరంగల్ లో నిర్వహించారు. బుధవారం నవోదయ విద్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పర్యవేక్షకులుగా వ్యవహరించిన జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి బొమ్మనబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని అంతర్గత సృజనాత్మకతకు ప్రేరణ కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించిన వరంగల్ విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి మాలోతు సారయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో విభిన్న బారతీయ సాంస్కృతిక వికాస అభివృద్ధికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని అన్నారు. కార్యక్రమ నోడల్ అధికారిగా జవహర్ నవోదయ విద్యాలయం పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ హీరాలాల్ వ్యవహరించారు. రెండు జిల్లాల్లోని 'పాఠశాలల స్థాయి ప్రేరణ ఉత్సవ్'లో మొదటి స్థానంలో నిలిచిన



ఒక బాలిక, ఒక బాలుడు ఈ పోటీలలో పాల్గొన్నారు. జనగాం జిల్లాకు చెందిన 88 పాఠశాలల నుండి మొత్తం 172 విద్యార్థులు మరియు వరంగల్ జిల్లాకు చెందిన 122 పాఠశాలల నుండి 243 మంది విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాస రచన,డ్రాయింగ్,పాటలు, పద్యాల రచన,కార్టూన్స్ గీయడం విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతి జిల్లా నుండి ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన 15 మంది బాలికలను,15 మంది బాలురను మొదట ఎంపిక చేశారు. వారిని వికసిత భారత్, దేశం పట్ల నా వైఖరి అనే అంశాలపై రెండు ప్యానళ్ల న్యాయ నిర్ణేతలు ముఖాముఖి నిర్వహించి ప్రతి జిల్లా నుండి ఒక బాలికను మరియు బాలుడిని ఎంపిక చేస్తారు. వీరికి ప్రధాని నరేంద్ర మోడి ప్రాథమిక విద్య అభ్యసించిన గుజరాత్ లోని వాద్ నగర్ లో వారం రోజుల పాటు రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ అందిస్తారు. ఆ శిక్షణలో బారతీయ సంస్కృతి,చారిత్రక వారసత్వం,వికసిత భారత్ ఏ2047,బారతీయ కళలు,బారతీయ శాస్త్రవేత్తలు,భారత స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సేవకులు, భారత సాంకేతిక అభివృద్ధి గూర్చి విస్తృతంగా అవగాహన కల్పిస్తారు. అలాగే వీరికి గుజరాత్ లోని చారిత్రక ప్రదేశాల సందర్శనకు క్షేత్ర పర్యటన ఏర్పాటు కూడా చేస్తారు. వివిధ రాష్ట్రాల్లోని 10 జిల్లాల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను ఒక బ్యాచ్ గా చేసి ఈ ప్రేరణ కార్యక్రమం శిక్షణ అందిస్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు సుధీర్, రామలింగయ్య, అనురాధ మరియు న్యాయనిర్ణేతల ప్యానల్ లో అనిత, వెంకటేశ్వర్లు,భవాని, కృష్ణవేణి, చక్రవర్తుల శ్రీనివాస్, అశోక్, మాధవి,ప్రభ సభ్యులుగా వ్యవహరించారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఉగాది శుభాకాంక్షలు



**నల్లబెల్లి ఏప్రిల్ 10 (జనం సాక్షి):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో మండల నాయకులు బుధవారం నల్లబెల్లి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ ఈ యాదాడి ప్రతి ఇంట సిరులు పండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టు పెల్లి మురళీధర్ రావు, మాజీ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, క్లస్టర్ ఇన్చార్జీలు గంద శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రావు, మండల నాయకుడు వక్కల చంద్రమౌళి పాల్గొన్నారు.

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాకు ఆదర్శం

● సామాజిక కార్యకర్త ఇమ్మడి జితేందర్ రెడ్డి



**బచ్చన్నపేట ఏప్రిల్ 10 ( జనం సాక్షి) :** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సేవ కార్యక్రమాలు మాకు ఆదర్శమని బచ్చన్నపేట మండలం కేసిరెడ్డి గ్రామానికి చెందిన ఇమ్మడి జితేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీతో మాట్లాడుతూ కేసిరెడ్డిపల్లేలో కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి 30000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామిని కుమ్మరి సంఘం అభి వృద్ధి కి పాటు పడుతానని ఇచ్చిన హామీ ప్రకారం అయన ఆదేశాల మేరకు అమలు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుమ్మరి సంఘం నాయకులు యువకులు ఉన్నారు.

## పల్లె ప్రకృతి వనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

**ములుగు ప్రతినిధి,ఏప్రిల్10(జనం సాక్షి):** బుదవారం ములుగు జిల్లా కేంద్రం లోని పల్లె ప్రకృతి వనాన్ని,నర్సరీని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పచ్చదనం పెంచాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి మండలంలో సుమారు 5 నుంచి 10



ఎకరాల్లో బృహత్ పల్లె ప్రకృతి వనంను ఏర్పాటు చేశాం అని,వేసవి కాలం దృష్ట్యా మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలని, వాటి సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. చుట్టూ ఫెన్సింగ్ పకడ్బందీగా ఉండాలని అన్నారు. నర్సరీ లోని మొక్కలకు సిబ్బంది సమయానికి నీరు అందించాలని అన్నారు. మొక్కల పెంపకం లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ రఘు , ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు అన్ని పార్టీల నాయకులు పాటించాలి

● ఎన్నికల రిటర్నింగ్ అధికారి డిఎస్ వెంకన్న



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 09 (జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అన్ని రాజకీయ పార్టీ ల నాయకులు ఎన్నికల నియమ నిబంధనలు, ఎన్నిక ల కోడ్ సందర్భంగా అధికారులు సూచించిన విధంగా పాటించాలని స్టేషన్ ఘన్పూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ డీఎస్ వెంకన్న అన్నారు. బుధవారం రోజున ఆర్ డిఓ కార్యాలయంలో ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆధ్వ ర్యంలో నియోజక వర్గం స్థాయి నందలి అన్ని పొలిటిక ల్ పార్టీల అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ లతో ఎన్నికల నియమ నిభందనావలి,ఎన్నికల కోడ్ నందు పాటించ వలసిన సూచనల విషయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకన్న మాట్లా డుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాల మీద ఉన్న రాజకీయపార్టీల ఫ్లెక్స్ లు,రాతలు తొలగించామ ని తిరిగి మరల ఎలాంటి రాజకీయ పార్టీల ప్రకటనలు రాయకూడదని, ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లు వేయకూడద ని అన్నారు. ముందస్తు అనుమతులు లేకుండా ఎలాం టి రాజకీయ పరమైన సభలు సమావేశాలు చేయరాద ని,రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఎలాంటి మైక్ లు గానీ డీజే లు గానీ ప్రచార రథాలు గానీ నడప కూడదని అన్నారు. వాహన, సమావేశాల కు సంబంధించిన అనుమతుల కొరకు సువిధ ఆప్ నందు దరఖాస్తు చేసుకోవాలని, ఎం సి సి, ఫ్లేయింగ్ స్కాడ్, సెక్టోరియల్ ఆఫీసర్స్ మొదలగు బృందాలు ఎన్నికల కోడ్ ను క్షుణ్ణంగా పరిశీలనచేస్తాయని ఏదైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగినట్లు తెలిస్తే తగు చర్య లు తీసుకుంటామని అన్నారు. ఇతరత్రా ఎన్నికలనియ మ నిభందనల అంశాలపై తగు సలహాలు సూచనలు జారీ చేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు అర్జున్, రవీందర్, రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## శరవేగంగా కామేశ్వరాలయ పునరుద్ధరణ పనులు

**వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్10 (జనంసాక్షి):** రామప్ప కామేశ్వరాలయ పునరుద్ధరణ పనులు గత 15 రోజుల నుండి అత్యంత వేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈరోజు కేంద్ర పురావస్తు శాఖ టెక్నికల్ టీము సందర్శించి బేస్ లేయర్(ఫౌండేషన్ పునాదిరాయి)కొలతలను లెవెల్స్ లను తీసుకుని రామప్ప దేవస్థానం యొక్క పునాదిరాయితో పోల్చుతూ మరియు తూర్పు వైపున ఉన్నటువంటి ప్రాకార గోడ



పునాదిరాయితో అలాగే పడమర వైపున ఉన్నటువంటి వంటశాల గది పునాదిరాయితో సరిపోతున్నాయా లేదా అనే విషయాన్ని లెవెలింగ్ ఇన్స్ట్రుమెంట్తో పరీక్షించి కొలతలను మరియు లెవెల్స్ ను రికార్డు చేసి ఉన్నారు ఇట్టి కొలతల ఆధారంగానే కామేశ్వరాలయము పునాదిని పునరుద్ధరించేందుకు తగినటువంటి విధంగా అన్ని ఏర్పాట్లు మరియు సర్వేలను చేసినట్టుగా అలాగే పునాదిరాయి అన్నింటికి ప్రత్యేకమైన నెంబర్స్ వేసి ఫోటో డాక్యుమెంటేషన్ వీడియో డాక్యుమెంటేషన్ చేసి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టుగా కేంద్ర పురావస్తు శాఖ అధికారులు తెలిపారు. బుధవారం రోజున పాల్గొన్నటు వంటి కార్యక్రమంలో కేంద్ర పురావస్తు శాఖ జిల్లా అధికారి మడిపల్లి మల్లేశం,అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణ చైతన్య,సర్వేరు ప్రశాంత్,విశ్రాంత డ్రాఫ్స్ మెనూ కనకరాజు అలాగే ఫోటోగ్రాఫర్ సుబ్బారావు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** ఇటీవల మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన గోపగాని సురేందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా బుధవారం పదవ తరగతి స్నేహితులు రూ45వేలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో చింతకింది సతీష్, బుర్ర ధనుంజయ ,శివ, రాకేష్, భారత్, మధు, విష్ణు, కుమార్, ప్రశాంత్ ,కరుణ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు ఎండిపోకుండా చూడాలి

● జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు ప్రతినిధి,ఏప్రిల్10(జనం సాక్షి):** నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్ లలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం కలేక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ కుమార్, ఏపిడి వెంకటనారాయణ లతో కలసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఏపిఓ,ఈసి ల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటేందుకు నర్సరీలలో మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలని తెలిపారు.వేసవి ఉష్ణోగ్రతల వల్ల నర్సరీల్లో మొక్కలు



చనిపోయే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని నర్సరీలలో జామ, అల్లనేరేడు, అలోవెరా వంటి మొక్కలను పెంచాలని అన్నారు. మొక్కలు పెంపకం పని ప్రదేశాలలో కార్మికులకు తాగునీరు,నీడ టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఉపాధి హామీ పథకంలో అన్ని మండలాల్లో ఎక్కువ పని దినాలు కల్పించే విధంగా చూడాలన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు లేబర్ పేమెంట్, మెటీరియల్ పేమెంట్ వారంలోగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని బృహత్ పల్లె ప్రకృతి వనాలలో మొక్కలు చనిపోతే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజిల్లాలోని ఏపీఓ లు, ఈసి లు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాలను సందర్శించిన వరంగల్ సిపి అంబర్ కిషోర్ జా



**వరంగల్ బ్యూరో ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** రంజాన్ పర్వదిన వేళ ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించుకునే మాట్టేవాడ, హనుమకొండ బొక్కల గడ్డ ఈద్గాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్థానిక పోలీస్ అధికారులతో కల్సి ఈద్గాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రార్థన సమయంలో పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ప్రశాంతమైన వాతావరణం లో ముస్లిం సోదరులు ప్రార్థనలు జరుపుకునే విధంగా తగు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాల్సింది పోలీస్ కమిషనర్ అధికారు లకు ఆదేశించారు. పోలీస్ కమిషనర్ వెంట స్పెషల్ బ్రాంచ్, హనుమకొండ, వరంగల్, ట్రాఫిక్ ఏసీపీలు జితేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, నందిరాం నాయక్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,గోపి, సతీష్, శ్రీధర్ తో పాటు ఎస్. ఐలు వున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 10(జనం సాక్షి) :** మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన ఆమ్లెట్ గ్రామైన మంగలపల్లిలో బుధవారం రోజున ప్రధాన రహదారిపై టాటా ఏసీ బైక్ లూనా ఢీకొని ఘోర రోడ్డుప్రమాదం లో ప్రమాదవశాత్తు ఒకరు గాయాలపాలైన సంఘటన చోటు చేసుకుంది. ప్రమాదానికి గురైన వ్యక్తి కాళ్ళు విరగడంతో హుటాహుటిన హనుమ కొండ హాస్పిటల్ కు తరలించగా వ్యక్తి మృతి చెందారు. మృతుడి వివరాలు సయ్యద్ కరీమ్ తండ్రి ఇబ్రహీం స్థానికుల వివరాల మేరకు మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన ఆమ్లెట్ గ్రామైన మంగలపల్లిలో బుధవారం రోజున ప్రధాన రహదారిపై టాటా ఏసీ బైక్ లూనా ఢీకొని ఘోర రోడ్డుప్రమాదం లో ప్రమాదవశాత్తు ఒకరు గాయాలపాలైన సంఘటన చోటు చేసుకుంది. ప్రమాదానికి గురైన వ్యక్తి కాళ్ళు విరగడంతో హుటాహుటిన హనుమ కొండ హాస్పిటల్ కు తరలించగా వ్యక్తి మృతి చెందారు.

# పాలకుర్తిలో వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు



**పాలకుర్తి, ఏప్రిల్ 10 (జనంసాక్షి)** పాలకుర్తి మండల కేంద్రంలో పోలీసులు వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేశారు.బుదవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో సీఐ మహేందర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు జనగామ రూట్ లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు ఈ. సందర్భంగా సిఐ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సాయంత్రం 4గంటల నుండి 6గంటల వరకు పెట్రోలింగ్ లో భాగంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయి ప్రసన్న కుమార్, పోలీస్ సిబ్బంది, సి ఏ పి ఎఫ్ బలగాలతో వాహనాల తనిఖీ లో భాగంగా నెంబర్ ప్లేట్స్ లేని 5ట్రాక్టర్లును,1కార్, 2బైక్స్ లను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

# ఇఫ్తార్ విందులో ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య



**మహదేవపూర్ ఏప్రిల్ 10 (జనం సాక్షి ) :** అన్నారం గ్రామంలోని జమ మజీద్ లో ఎంపీటీసీ మంచినీళ్లు దుర్గయ్య పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ దుర్గయ్య ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి నేటి ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఇఫ్తార్ విందులో స్థానిక ముస్లిం పెద్దలు అమిర్రెల్లి . హెూలీ భాష కాజా. మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ రఫీ ముస్లిం సోదరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీటీసీ మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మజీద్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీటీసీ దుర్గయ్య తెలిపారు.

## మాజీ ఎంపిపి కోతి ఉప్పలయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**పాలకుర్తి, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** దేవరుప్పుల మాజీ ఎంపీపీ కోతి ఉప్పలయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి ,హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. కోతి ఉప్పలయ్య మంగళవారం మృతి చెందగా రాపాక సత్యనారాయణ నిరంజన్ రెడ్డి తిరుపతిరెడ్డి బుధవారం మృతుడు ఉప్పలయ్య భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,మాజీ ఎంపిపి కోతి ఉప్పలయ్య'తొలి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ తుది శ్వాస విడిచే వరకు కాంగ్రెస్ కండువానే కప్పుకొని మృతి చెందిన అసలైన కాంగ్రెస్ పార్టీ నాయకుడని' కొనియాడారు.వారి వెంట పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కోడూరు మురళీధర్ రెడ్డి,బైరు భార్గవ్, గడ్డం యాకసోమయ్య, గోనె మహేందర్ రెడ్డి,దావేర అనిల్ కుమార్ మండల కాంగ్రెస్ నాయకులు,తదితరులున్నారు.

## వంగర గురుకుల పాఠశాలలో విద్యార్థులు యోగ కరాటే ప్రదర్శన



**భీమదేవరపల్లి. ఏప్రిల్ 10(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం వంగర గ్రామం లోని పీవీ రంగారావు తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల లో బుధవారం కరాటే, సెల్ఫ్ డిఫెన్స్ యోగ ప్రదర్శన సమావేశం జరిగినది గత రెండు నెలల నుంచి తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలో బాలికల కోసం ఆత్మ రక్షణ క్రీడలో శిక్షణ ఇప్పిస్తుంది . కరాటే యోగ సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్ కోచ్ రవళి,ఆధ్వర్యంలో పాఠశాలలోని బాలికలకు నేర్పించడం జరిగినది నేర్చుకున్న విన్యాసాలు విద్యార్థులు చాలా చక్కగాప్రదర్శించారు ప్రిన్సిపల్ సురేఖ, మాట్లాడుతూ కరాటే అందరూ అమ్మాయిలు నేర్చుకోవాలి అని చెప్పారు.ప్రతి అమ్మాయికి కరాటే వాళ్ళని వాళ్ళు ఇతరుల నుంచి ఆపద సమయం లో కాపాడుకోవటానికి ఉపయోగ పడుతుందని ఆత్మ స్థైర్యాన్ని పెంచుతుందని వారు తెలిపారు.అమ్మాయిలు కచ్చితంగా కరాటే నేర్చుకోవాలి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పిటి నిర్మల, కోచ్ రవళి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కిలా వరంగల్ ఈద్గా వద్ద రంజాన్ ఏర్పాట్లు పూర్తి



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అండర్ రైల్వే గేట్ కిలా వరంగల్ ఈద్గా వద్ద గురువారం నిర్వహించే రంజాన్ వేడుకకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి ఈ మేరకు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అన్ని రకాల గురువారం ఉదయం 9:30 గంటలకు నమాజ్ ప్రారంభమవుతున్నట్లు సంబంధిత ముస్లిం పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా షౌకత్, నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి కళ్యాణానికి లగ్నపత్రిక



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని రంగసాయిపేట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం లో కల్యాణ మహెూత్సవంలో భాగంగా లగ్న పత్రిక రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీధరచార్యులు,పండితులు భార్గవ శర్మ,ఆలయ చైర్మన్ పులిగిల్ల రామయ్య, ఆలయ ధర్మకర్తలు వద్దిరాజు రంగారావు, వద్దిరాజు శ్యామ్ సుందర్, శ్రీనివాస్, ప్రశాంత్, ఖిలా వరంగల్ పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్దన్ బిజెపి రాష్ట్ర నాయకులు కొల్లూరి యోగా నంద్, వల్పదాసు కృష్ణ, బోలుగోడ్డు అనిల్, విలసాగరం శ్రీనివాస్ (చిన్న ), శెంకేశి అనిల్, వద్దే శిరీష్, అవునూరు కుమార్,సోమా అనిల్, శేర్ల ప్రభాకర్ వివిధ కుల సంఘాల పెద్దలు మరియు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.